www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -273 గురువారం08 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disitrcts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో

# యూరియా కష్టాలు లేవు

**కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయి.**

**షాపుల్లో లేని యూరియా యాప్‌లలో ఎలా వస్తుంది? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఖమ్మం బ్యూరో/జనవరి 7ప్రజావినికిడి,**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవని. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన కేటీఆర్ సభ విజయవంతం జరిగింది.ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల నీ అభినందనలు తెలియ జేసే వారిని ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలుమిగతా 2లో...



## అమరావతికి చట్టబద్ధత

# కల్పించండి.

**అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి**

**జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం**

**60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణ**

**రాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి**

న్యూఢిల్లీ:**జనవరి 7ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో...



## రేవంత్ రెడ్డి సోదరుడికి

# సిట్ నోటీసులు

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు**

**విచారణకు రావాలంటూ కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు**

**బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్టు దర్యాప్తులో తేలిన వైనం**




తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత సోదరుడు కొండల్ రెడ్డికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నోటీసులు పంపింది. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసులో అధికారులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి విపక్ష నాయకుడిగా ఉన్న రోజుల్లో కొండల్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేశారని దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం తీసుకోవడం కోసం విచారణకు పిలుస్తున్నారు.మిగతా 2లో...


## 24 గంటల్లో 28.95 లేన్-కిలోమీటర్ల రోడ్డు

**విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..**

**ఏపీలో ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు**

**ఇది భారత్, ఏపీకి గర్వకారణమని సీఎం చంద్రబాబు వ్యాఖ్య**

**ఈ మార్గంతో సగానికి తగ్గనున్న అమరావతి-బెంగళూరు ప్రయాణ సమయం**




# మున్సిపోల్‌కు సిద్ధంకండి

**పోలింగ్ సిబ్బంది వివరాలు టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయండి**

**జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం -జనవరి 20 లోపు షెడ్యూల్ విడుదల?**

హైదరాబాద్**జనవరి 7ప్రజావినికిడి,**

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ఆదేశించింది. రాష్ట్రంలోని మున్సిపాల్టీలు, కార్పోరేషన్ల రెండో సాధారణ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు సంబంధిత అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బ్యాలెట్ బాక్సులు అంచనా వేసి, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని ఆదేశించారు.రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్ సర్వెలెన్స్ టీంల(ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వెలెన్స్ టీం(ఎస్ఎస్‌టీ)ల నియామకం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నియామకం కోసంమిగతా 2లో...



## సిఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి




హైదరాబాద్,**జనవరి 7ప్రజావినికిడి,**సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.



## కుక్క ఏ మూడ్ లో ఉందో

# ఊహించలేం

**సుప్రీం ధర్మాసనం**

**కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య**

**వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న**

వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయనిమిగతా 2లో...

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

**పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియాకం**


న్యూఢిల్లీ,**జనవరి 7ప్రజావినికిడి,**త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారంనాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు -పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ 2లో...



## గోదావరి మిగులు జలాలపై

# రాజకీయాలు తగవు

**ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక...మీడియాతో చంద్రబాబు**



ఏలూరు,**జనవరి 7ప్రజావినికిడి,**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. మిగతా 2లో...

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)
ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో 28.95 లేన్-కిలోమీటర్ల రోడ్డు

**విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..**

**ఏపీలో ఎన్‌హెచ్‌ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు**


**అమరావతి జనవరి 7ప్రజావినికిడి,**
బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో భాగంగా ఏపీలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనాూ×) రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ఇది భారత్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు తెలిపారు.
"బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (చీఎ-544+)లో వీ/ం రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా చీనాూ× 24 గంటల్లోనే 28.95 లేన్-కిలోమీటర్ల పొడవున, 10,675 మెట్రిక్ టన్నుల తారు కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పింది" అని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.
కేంద్ర ప్రభుత్వ దార్శనికత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచస్థాయి రహదారుల నిర్మాణం, ఇంజినీర్లు, కార్మికుల అసాధారణ నిబద్ధత వల్లే ఈ ఘనత సాధ్యమైందని ఆయన కొనియాడారు. ఇదే కారిడార్‌లోని ఇతర ప్యాకేజీలలో 2026 జనవరి 11 నాటికి మరో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.
భారత్‌మాల ఫేజ్-×× కింద చేపట్టిన ఈ ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం ఇటీవల వేగం పుంజుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నుంచి బెంగళూరుకు ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న 11-12 గంటల నుంచి సుమారు 6 గంటలకు తగ్గనుంది. ఈ రహదారి ఏపీలోని గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాల మీదుగా కర్ణాటకలోకి ప్రవేశిస్తుంది.
మొత్తం 518 నుంచి 624 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారిని సుమారు రూ.19,200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇందులో కోడికొండ నుంచి అద్దంకి/ముప్పవరం వరకు 342 కిలోమీటర్ల భాగం పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్ కాగా, మిగిలిన భాగాన్ని బ్రౌన్‌ఫీల్డ్ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఏపీ కనెక్టివిటీకి, సరుకు రవాణాకు కీలకం కానుంది.

# చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

**వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు**

**కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా**

వాషజంగ్టన్ **జనవరి 7ప్రజావినికిడి,**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్



ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# ఆరెంజ్ ట్రావెల్స్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

## 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత-ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

హైదరాబాం**జనవరి 7ప్రజావినికిడి,**జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర



ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.
----------

# మున్సిపోల్‌కు సిద్ధంకండి

ఉద్యోగుల వివరాలను టీ పోల్ యాప్‌లో తక్షణమే అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లా, మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఎన్నికల సంఘం నిర్వహించింది. గురువారం ప్రధాన రాజకీయ పార్టీల రాష్ట్ర స్థాయి ప్రతినిధులతో హైదరాబాద్‌లో సమావేశం కానుంది. తెలంగాణలో గడువు ముగిసిన 117 మున్సిపాల్టీ పాలకవర్గాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి షెడ్యూల్ ఈ నెల 20వ తేదీ లోపు విడుదలయ్యే అవకాశం ఉంది.
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు ఈ నెల మూడో వారంలో




షెడ్యూల్ విడుదలయ్యే అవకాశమున్నందున అందుకు తగ్గట్టు ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఓటర్ల జాబితా సవరణ గడువును రాష్ట్ర ఎన్నికల సంఘం పొడిగించింది. తెలంగాణ మున్సిపాల్టీ చట్టం, 2019లోని సవరించిన సెక్షన్ 195-ఏ ప్రకారం వార్డు వారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12న ప్రచురిస్తారు. 13 నాటికి పోలింగ్‌స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి వాటిని టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. జనవరి 16న పోలింగ్‌స్టేషన్ల వివరాలతో పాటు ఫొటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను వార్డుల్లోని పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రచురిస్తారు.

# కుక్క ఏ మూడ్ లో ఉందో ఊహించలేం

(మొదటి పేజీ తరువాయి)
గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.
ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి..

(మొదటి పేజీ తరువాయి)
పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు.
అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు.
ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

# రేవంత్ రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)
ఇదే కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలకూ నోటీసులు వెళ్లాయి. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను కూడా రేపు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు కూడా ఇలాంటి నోటీసులు జారీ అయ్యాయి.ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఉన్న అధికారులతో వీరిద్దరికి ఉన్న సంబంధాలపై సిట్ అధికారులు క్షుణ్ణంగా ఆరా తీయనున్నట్టు తెలిసింది. అదే సమయంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో బాధితుడైన ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి నుంచి కూడా మరింత సమాచారాన్ని తీసుకునే అవకాశమున్నదని సమాచారం. కొండల్‌రెడ్డి వద్ద ఈ వ్యవహారానికి సంబంధించి పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. ఇక నవీన్‌రావు తండ్రి కొండల్‌రావు, ఎమ్మెల్యే కృష్ణారావు కుమారుడు సందీప్‌ల నుంచి కూడా జరిగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంపై తమకు అవసరమైన సమాచారాన్ని తీసుకోవడానికి అధికారులు ప్రశ్నావళిని సిద్ధం చేసుకొని ఉన్నారని సమాచారం. నిజానికి వీరిద్దరు కూడా బుధవారమే విచారణకు హాజరు కావాల్సి ఉండగా, కారణాంతరాల వల్ల తాము గురువారం వస్తామని సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు




(మొదటి పేజీ తరువాయి)
సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్లు దిండిగల రాజేందర్, ఖమర్, మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా? రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది? కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారు. ఇప్పుడు ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. కనీసం రైతులకు యూరియా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారు వాళ్లు. ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టుకోండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇప్పుడు రెండేళ్లు అయినా గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి భట్టి ఏమి సమాధానం చెబుతారు? అని కేటీఆర్ అన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు


(మొదటి పేజీ తరువాయి)
మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం08 జనవరి 2026

# వేదజ్ఞానంతో ఆత్మజాగృతి

## వేదగిరి రజతోత్సవంలో చిన్నజీయర్ స్వామి ప్రబోధం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని లాల్ పహాడ్ సమీపంలోని వేదగిరి గుట్టపై ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా,వేద పండితుడు డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేదగిరి రజతోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ దండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారు పాల్గొని, వేదాల మూలసూత్రాలను ఆధారంగా చేసుకుని భక్తులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామివారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కి మంగళ శాసనాలు అందించారు.అలాగే వేదాలను వివిధ సంగ్రహ గ్రంథాలుగా సమీకరించిన వేద పండితుడు డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి సేవలను ప్రశంసిస్తూ, వారికి కూడా అనేక మంగళ శాసనాలు అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారు రమేష్,అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,కమ్మరి భూపాల చారి స్వామి, మనోహర్ రెడ్డి,కోనేరు శ్రీను తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ చిన్నజీయర్ స్వామివారు ప్రసంగిస్తూ,వేదాలు కేవలం మంత్రసంపుటి మాత్రమే కాక, సమగ్ర జీవన విధానానికి మార్గదర్శక గ్రంథాలు అని తెలిపారు.వేదాలలో పేర్కొన్న సత్యం,ధర్మం, ఋతం అనే సూత్రాలే మన ఆలోచనలకు,చర్యలకు పునాదిగా ఉండాలని అన్నారు.ఉపనిషత్తుల బోధన ప్రకారం మనసు శుద్ధి ద్వారానే ఆత్మజ్ఞానం సాధ్యమవుతుందని, అదే నిజమైన ఆధ్యాత్మికత అని వివరించారు. వేదజ్ఞానం మనలోని కోపం,అహంకారం, భయాన్ని తగ్గించి, క్షమ,సహనం, కర్తవ్యబద్ధత వంటి మానవ విలువలను పెంపొందిస్తుందని చెప్పారు. సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే వేదాంత దృక్పథమే జీవన సమతుల్యతకు మూలం అని పేర్కొన్నారు. అదేవిధంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు వేదాల నుంచే పుట్టినవని, సమాజంలో శాంతి,సమరసత, ధార్మిక చైతన్యం నిలవాలంటే వేదజ్ఞానాన్ని తరతరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వామివారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బోయ కుర్మయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి,అనిల్ కుమార్,రామ్ లక్ష్మణ్, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 11న ఓసిల సింహగర్జన సమరభేరిని విజయవంతం చేయాలి

**ఓసి జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు -లక్షమంది తో ఓసిల సింహగర్జన బహిరంగ సభ**




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
జనవరి 11న హన్మకొండలో లక్ష మందితో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఓసిల సింహగర్జన సమరభేరి సభను విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు జాతీయ ప్రధన కార్యదర్శి కటంగూరి బుచ్చి రాంరెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో రెడ్డి,వైశ్య, వెలమ,బ్రాహ్మణ, కమ్మ,మార్వాడి సంఘాలతో ఏర్పడిన రాష్ట్ర ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో బుధవారం బషీర్ బాగ్ లో ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించగా,వివిధ సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు.పోలాడి రామారావు మాట్లాడుతూ ఓసిలంతా ఐక్యతతో ఉన్నప్పుడే తమ హక్కులను కాపాడుకోగలమన్నారుఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ లబ్ధి కోసం జరుగుతున్న అసత్య ప్రచారాలు,కుట్రలను సహించబోమని హెచ్చరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు పలు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో చట్టబద్ధత కలిగిన ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఓసి విద్యార్థులకు టెట్ అర్హత మార్కులను 90 నుంచి 70కి తగ్గించాలని డిమాండ్ చేశారు.అలాగే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల్లో వయో పరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌ను ఎలాంటి షరతులు లేకుండా ఐదేళ్ల కాలపరిమితితో జారీ చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్‌కు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను అదే వర్గంతో వెంటనే భర్తీ చేయాలని, సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని, కేంద్రఉరాష్ట్ర ప్రభుత్వాల సంక్షమ పథకాలను నిరుపేద ఓసి విద్యార్థులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం జనవరి 11న నిర్వహించే ఓసిల సింహగర్జన సభకు అన్ని ఓసి సామాజిక వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఐకాస నాయకులు కోరారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జూపల్లి కృష్ణారావు,తుమ్మల నాగేశ్వరరావు,ఏ పి మంత్రి భరత్,మాజీ మంత్రులు హరీశ్ రావు,దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డిలతో పాటు పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు రామారావు తెలిపారు. సమావేశంలోఐకాస జాతీయ ప్రధన కార్యదర్శి కటన్ గూరి బుచ్చి రాంరెడ్డి,ఆల్ ఇండియా వెలమ సంక్షమ సంఘాల ప్రధన కార్యదర్శి తాండ్ర శ్రీనివాస్ రావు,రాష్ట్ర ఆర్యవైశ్య ఐక్య వేదిక ప్రధన కార్యదర్శి తొడుపు నూరి విశ్వేశ్వర్ రావు , రాష్ట్ర కార్యదర్శి సకిలం రాజు,కమ్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో అందరూ సమానమే

## సమానమైన హక్కులు కల్పించాలి..

**కొందరు రాజకీయ నాయకులు మొసలి కన్నీరు కారిస్తే ప్రజలు నమ్మరు..**

**తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్ సభ్యుడు చిలకమర్రి నరసింహ..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):**
జనవరి 7,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో అందరూ సమానమే అని అందరికీ సమానమైన హక్కులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలో బుధవారం మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు నరసింహ మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో అందరూ సమానమేనని హక్కులు సమానంగా కల్పించాడు ముఖ్యంగా మహిళలకు,ఎస్సీలకు ఎస్టీలకు,బీసీలకు రాజకీయాల్లో, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాడు ముఖ్యంగా నేడు రాజకీయ నాయకులు నాయకురాలు తమ యొక్క ఎదుగుదల కోసం తమ యొక్క ఉనికి కోసం తాము ఇంకా అత్యున్నత పదవులకు రావడం కోసం నంగనాచి మాటలు మాట్లాడి ప్రజలను తమ మాటల మాయాజాలంతో మొసలి కన్నీరు కారిస్తే ప్రజలు చాలా చైతన్యం ఉన్నారని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. ఎందుకోసమంటే తిండికి సరిగ్గా లేని వ్యక్తులు,బస్సు కిరాయికి సరింగ లేని వ్యక్తులు సరియైన బట్టలు లేని వ్యక్తులు నేడు ఈ స్థాయికి ఏ ప్రజల పుణ్యాన ఎదిగారు ఏ పార్టీ పుణ్యాన ఎదిగారు ఏ ఉద్యమాల పుణ్యాన ఇంతగా కోట్లాదిగా వెనుకేసుకో గలిగారు తెలుసుకొని మాట్లాడితే మంచిది గత 25 సంవత్సరాలు క్రితం మీ బతుకులేందో మీ మనసును అడిగితే చెబుతుంది ఈ 25 సంవత్సరాల మీ బతుకంతా మీ ఆస్తిపాస్తులు ఎంత ఒకసారి నెంబర్ వేసుకోవాలి ఎంత పెట్టుబడి పెట్టి ఇంత లాభపడ్డారో ప్రజలకు చెబితే బాగుంటుంది ఏ వ్యాపారాలతో చేస్తే ఇంతగా వెనుకేసుకోగలిగారు. ఆత్మ పరిశీలన ఇన్ని పదవులు ఎలా పొందారో ప్రజలకు చెప్పాల్సినటువంటి అవసరం 25 సంవత్సరాలుగా మనం ఎంతమందిని గౌరవించామో కూడా ఎంతమంది పెద్ద మనుషులను తలపండిన రాజకీయ నాయకులను అవమానపరిచాము అవహేళన చేసాము ఆత్మగౌరవం అంటే మీకు అప్పుడు కనిపించలేదా ఇతను యొక్క ఆత్మగౌరవం మీరు ఎంతమంది తరఫున ఈ గత 25 సంవత్సరాల నుంచి పోరాడి వారికి అండగా ఉన్నారు. చెప్పాల్సినటువంటి అవసరం నీ మరిచిపోయి అందరిని తొక్కి ఎదిగి ఇప్పుడు నంగనాచి మాటలు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించి లబ్ది పొందాలని చూస్తే మోసపోవడానికి బహుజన బిడ్డలు ఎస్సీలు,ఎస్టీలు బీసీలు సిద్ధంగా లేరు గత 25 సంవత్సరాలుగా మీ నాటకాలు అందరిక అందరికీ తెలుసు ఆత్మగౌరవం అంటే మీకేనా ఇతరులకు ఆత్మగౌరవం ఉండదా మీరు ఎంతమందికి ఆత్మ గౌరవం ఇచ్చారు 25 సంవత్సరాలుగా ఎంతమందిని గౌరవించారు మీ మాటల మాయాజాలంతో ఇతరులను ముఖ్యంగా ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలనుకుంటే బహుజన బిడ్డలైన ఎస్సీలు,ఎస్టీలు బీసీలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దయతో రాజకీయంగా చాలా చైతన్యం మై ఉన్నారు. అని గుర్తుంచుకొని చీప్ పాలిటిక్స్ మాట్లాడకుండా ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకొని పోరాటం చేసి మీ యొక్క శక్తిని నిరూపించుకుంటే మంచిదని తెలిపారు.

# ఆదివాసీ సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన తుడుందెబ్బ మండల కమిటీ



**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి 7**,వాజేడు మండలం నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియపర్చిన తుడుందెబ్బ మండల నాయకులు మండల అధ్యక్షులు తొర్రేం సంతోష్ కార్యదర్శి చాప లక్ష్మణ్ ఉపాధ్యక్షులు సోడే సారబాబు పూనెం యాదగిరి వాసం సంతోష్ పూనెం శ్రీనివాస్ తల్లాండి సంతోష్ కార్యదర్శులు కుర్సం మనోజ్ కుమార్ బోదెబోయిన శ్రీనాధ్, సృజన్,ఈ సందర్భంగా తొర్రేం సంతోష్ మాట్లాడుతూ మన గ్రామలో భారత రాజ్యాంగ 5వ షెడ్యూల్ చట్టాలను గర్వనించాలి ఆదివాసులకు ప్రజలకు అండగా ఉండాలని. ఆదివాసులను ఇబ్బంది చేసే పరిస్థితి ఉంటే వెంటనే స్పందించాలని చెప్పడం జరిగిందితొర్రెమ్ సంతోష్ గ్రామంలో కొమరం భీమ్ ఆశయాలతో అంబేద్కర్ ఆలోచనతో భారత రాజ్యాంగంలోని ఐదు షెడ్యూల్ చట్టాలను గౌరవిస్తూ భూ రెగ్యులేషన్ చట్టం ని 1970(1/70 యాక్ట్ ప్రతిష్టంగా నిర్వహించాలని మరియు పీసా 1996 చట్టాన్ని అమలు చేయాలని మాట్లాడడం జరిగింది.

# ఏసీబీ వలలో వరుస పెట్టి ముగ్గురు..!

**మొదట 5లక్షల లంచం డిమాండ్..! -రెండున్నర లక్షలకు డీల్. !**

**ముందే లక్షయాభై అడ్వాన్సుగా తీసుకున్న అధికారులు.!**

**లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):ం**
ంగారెడ్డి జిల్లా నందిగామ మండలం ఈదులపల్లి గ్రామ వ్యవసాయ క్షత్రంలో ఓ భవన నిర్మాణానికి అనుమతి కోసం ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి చెన్నయ్య ,ఎంపీఓ తేజ్ సింగ్,ఎంపీడీవో సుమతి,ముగ్గురి సమక్షంలో మొట్ట మొదట ఐదు లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు రెండున్నర లక్షలకు డీల్ కుదుర్చుకోగా ముందే లక్ష యాభై వేల రూపాయలు అడ్వాన్స్ గా తీసుసుకున్నారు. మిగతా లక్ష రూపాయలు బుధవారం నాడు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు సాక్షత్తు నందిగామ ఎంపీడీవో కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేశంపేట మండలం కొత్తపేట వార్డ్ మెంబర్ కు ఘన సన్మానం




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్రంలో బెస్తగంగపుత్ర చైతన్య సమితి గంగపుత్ర సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ప్రెసిడెంట్ మంగళపల్లి శంకర్ తెలంగాణ కార్పొరేషన్ మెట్టు సాయికుమార్ గంగపుత్ర కొత్తపేట రెండో వార్డ్ మెంబర్ అల్లే ప్రవళిక సంతోష్ కుమార్ తో పాటు,కే.బాలు,ఏ.రాజు,పి,సతీష్, ఏ.ప్రకాష్ గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు సభ్యులందరూ పాల్గొన్నారు.

# కెపిహెచ్‌బి వెంకటేశ్వరాలయంలో భారీ చోరీ

**బంగారు, వెండి ఆభరణాలు దోచుకున్న దొంగలు**

హైదరాబాద్,**జనవరి 7ప్రజావినికిడి,**



కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధి సర్దార్ పటేల్ నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన దొంగలు 15 తులాల వెండి, 3 తులాల బంగారు ఆభరణాలు.. వెండి, పంచలోహ విగ్రహాలను ఎత్తుకెళ్లారు. బుధవారం తెల్లవారుజామున రోజువారీ పూజల కోసం ఆలయాన్ని తెరిచిన పూజారులు చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. నిందితులు ఆలయంలోకి ప్రవేశించి చోరీ చేసిన దృశ్యాలు సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. ఫుటేజీని పరిశీలించిన పోలీసులు.. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి**

**సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం**



**ప్రజావినికిడి,(మహేశ్వరం):జనవరి 7,**

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే, కిచ్చన్న లక్ష్మారెడ్డి అన్నగారి ఆదేశానుసారం ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో మీటింగ్ పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రశాంతి హిల్స్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు కార్యదర్శి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడానికి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

## కుంగ్ ఫు లో యూనిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నాలుగో నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2026 నిర్వహించినారు.లక్ష్యం షూటోకాన్ కరాటే అకాడమీ ఇండియా టోర్నమెంట్ నిర్వహించిన అనిల్ యాదవ్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పటాన్ చెరువు లో జరిగిన కుంగ్ ఫు ప్రదర్శనలో యూనిక్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ఆకాంక్ష,దేవాన్ష్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని సత్తా చాటారు.స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్,ఎస్సై ప్రణయ్ కుమార్ కలిసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేందర్, బాలరాజ్ మాస్టర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలి

**తండా అభివృద్ధిలో నీకు వెన్నంటూ నేనుంటా ఎమ్మెల్యే హామీ**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూక్ నగర్ మండలం సర్పంచుల సంఘం కార్యనిర్వాహన కార్యదర్శిగా దేవుని బండ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మూడవత్ శ్రీను ఎన్నికయ్యారు. ఫరూక్ నగర్ మండల సర్పంచ్ల సంఘం ఎన్నిక సందర్భంగా శ్రీనుకు ఈ అవకాశం దక్కింది.మండలంలో అత్యధిక మెజార్టీ సాధించిన సర్పంచులలో ఆయన ఉన్నారు. మంగళవారం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఈ అవకాశం దక్కింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు శ్రీను ని సన్మానించారు. వీరందరూ మరింత రాజకీయంగా రాణించాలని గొప్ప పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షంచారు. అదే విధంగా ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్, ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్,ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన మధురాపూర్ సర్పంచ్ ఎల్.శివారెడ్డి లను ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఫారుక్ నగర్ మండల కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**'బాకీ కార్డుల'ను ఆవిష్కరించిన శ్రీనివాసగౌడ్**

మహబూబ్నగర్**జనవరి 7ప్రజావినికిడి,**

మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా విఫలమైనదని ఆరోపించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా సహాయం మరియు రుణమాఫీ చేయకుండా ప్రజలకు బాకీ పడిందన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# 19వ రాజీవ్ గాంధీ అండర్-19 ఆల్ ఇండియా క్రికెట్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**ప్రజావినికిడి, (అంబర్‌పేట్):**

అంబర్‌పేట వాటర్ వర్క్ గ్రౌండ్‌లో బుధవారం 19వ రాజీవ్ గాంధీ అండర్‌ఉ19 ఆల్ ఇండియా క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభమైంది.క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ వి. హనుమంతరావు ఆధ్వర్యంలో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆది అవినాష్,ప్రధాన కార్యదర్శి శంబుల శ్రీకాంత్ గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టోర్నమెంట్‌ను రాష్ట్ర మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి,మాజీ భారత క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఫైనల్ మ్యాచ్ ఈ నెల 10న సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో జరుగుతుందని,రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఫైనల్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.సీఎం స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తామని ప్రకటించడం అభినందనీయమని అన్నారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, హనుమంతరావు గత 19 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా



నిర్వహించడం ప్రశంసనీయమని, రాజీవ్ గాంధీతో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధాలను గుర్తు చేశారు.కార్యక్రమంలో అంబర్‌పేట కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ సి.రోహిన్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్,గణేష్, తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖైరతాబాద్ డిస్ట్రిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్, టీజీఎంఈఆర్ఐఈఎస్ అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషి,జాతీయ సిఎఫ్ఐ అధ్యక్షుడు హైయెస్ట్ సాదిక్ పాషా, ప్రధాన కార్యదర్శి అమరజీత్ కుమార్, టెక్నికల్ సెక్రటరీ రజినీకాంత్,మాజీ కార్పొరేటర్లు తో పాటు పలువురు నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో మాటా గ్రాండ్ ఫినాలే

**హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు**

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**

దేశంపై ఉన్న ప్రేమతో సేవ,సంస్కృతి, సమానత్వం అనే మూడు లక్ష్యాలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు మన అమెరికన్ తెలుగు అసోసియేషన్(మాటా) ప్రెసిడెంట్ కిరణ్ దుగ్గది తెలిపారు.దానిలో భాగంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్(టాస్క్) సంయుక్తంగా తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందజేసినట్లు వెల్లడించారు.బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ నెల 9న రవీంద్ర భారతిలో నిర్వహించ తలపెట్టిన మాట గ్రాండ్ ఫినాలే బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రజా ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. విద్యార్థులకు మాటా ఆర్థిక సహకారం, ఉచితంగా సాఫ్ట్‌వేర్ స్కిల్స్ శిక్షణతో పాటు, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్,నాలెడ్జ్ నైపుణ్యాలతో ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు పొందేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు.శిక్షణ పొందిన 600 మంది గ్రామీణ విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.




మాటా ఆధ్వర్యంలో దేశంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతీ ఎన్ఆర్ఐ తమ స్వగ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాభివృద్ధి,ఆరోగ్య సంరక్షణ తదితర రంగాల్లో సహకరిస్తున్నారని స్పష్టం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. సమావేశంలో మాటా జనరల్ సెక్రటరీ విజయ్ భాస్కర్ కలాల్,ఇండియా కో-ఆర్డినేటర్ డా.విజయ్ భాస్కర్ బోల్గాం,మల్లిక్ రావు బొల్లా,సెక్రటరీ శ్రీధర్ గుడల తదితరులు పాల్గొన్నారు.

# విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

**ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం**

**తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య**

**ఇరు కుటుంబాల్లో పెను విషాదం**

హైదరాబాద్,**జనవరి 7ప్రజావినికిడి,** ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెందిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో కూడా వీరిద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి కోలుకున్నారు. గత కొంతకాలంగా మహేష్, పూజ ప్రేమించుకున్నట్లు సమాచారం. ఇలా ప్రేమ కారణంగా అనేక మంది యువతీ యువకులు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారు. కొందరు హత్య చేస్తుండగా.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రేమలో మోసపోయామని కొందరు, పెద్దలు ఒప్పుకోలేదని మరికొందరు ఇలా తమ నూరేళ్ల జీవితాన్ని అర్థాంతరంగా ముగిస్తున్నారు. :వారిద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. జీవితాంతం కలిసి జీవించాలని కలలు కన్నారు. అందుకు పెద్దలు




ఒప్పుకోలేదు. దీంతో ఒకరు లేకుండా మరొకరు ఉండలేక చావే శరణ్యమని భావించారు. ఉరేసుకొని ప్రియురాలు పెట్రోల్ పోసుకొని నేడు ప్రియుడు ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. క్షణికావేశంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.రంగారెడ్డ జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటినుంచి తన తల్లి అలివేలు

కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) గత నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు.

విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు.

దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడింది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో...పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటాడేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం ఎనిమిది గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురూకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయంత్రం మృతదేహాన్ని తీసుకొచ్చి పూడ్చిపెట్టారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి

### విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ,**జనవరి 7ప్రజావినికిడి,**



పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

-----------

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

### ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్,**జనవరి 7ప్రజావినికిడి,**




పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# బైక్‌ను వేగంగా ఢీకొన్న ఆటో

### తల్లీ కొడుకులు దుర్మరణం

కర్నూలు,**జనవరి 7ప్రజావినికిడి,**జిల్లాలోని




కౌతాళం మండలం ఎరిగేరి సమీపంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఎరిగెరి గ్రామంలో శ్రీ బంగారమ్మ అవ్వ మహోత్సవానికి వెళ్లారు తల్లీకొడుకు మహాదేవి, నాగిరెడ్డి. దేవర సందర్భంగా మొక్కులు తీర్చుకొని తిరిగి కౌతాళంకి బయలుదేరారు. అమ్మవారి దర్శనం తర్వాత ఎంతో సంతోషంగా వెళ్తున్నవాహనాన్ని ఆటో రూపంలో మృత్యువు వెంటాడింది. వారు ప్రయాణిస్తున్న బైక్‌ని.. ఆటో ఢీ కొట్టడంతో ఎగిరి అవతల పడ్డారు. ప్రమాదంలో తల్లీ, కొడుకు తీవ్రంగా గాయపడటంతో కన్నుమూశారు. దైవ దర్శనానికి వెళ్లిన తల్లీకొడుకులు కన్నుమూయడంతో గ్రామంలో తీవ్ర విషాదంలో నెలకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు భద్రతా చర్యలు ఎంత కఠినతరం చేస్తున్నా ప్రమాదాలను మాత్రం అరికట్టలేకపోతున్నారు.

------------

# పారిశ్రామిక ప్రదర్శనలో అటవీ శాఖ స్టాల్

హైదరాబాద్**జనవరి 7ప్రజావినికిడి,**



నాంపల్లి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అటవీ శాఖ స్టాల్‌ను తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ప్రధాన అటవీ సంరక్షకులు డా. సువర్ణ బుధవారం ప్రారంభించారు. అటవీలు, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం మరియు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రదర్శించడమే ఈ స్టాల్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ అటవీ శాఖ ప్రదర్శనలో అటవీ సంరక్షణ, వన్యప్రాణి నిర్వహణ, పరిశోధన, సమాజ భాగస్వామ్యం వంటి విభాగాల్లో శాఖ చేపడుతున్న కార్యక్రమాలను సమగ్రంగా చూపిస్తున్నారు. వివిధ నమూనాలు, పోస్టర్లు, సమాచార ఫలకాలు మరియు ఇంటరాక్టివ్ అంశాల ద్వారా అన్ని వయస్సుల సందర్శకులకు అటవీల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి అవగాహన కల్పించేలా ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , నెహ్రూ జూలాజికల్ పార్క్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, అలాగే వెదురు ఉత్పత్తుల విభాగాల ద్వారా ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో పరిశోధన కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు, ఈకో టూరిజం కార్యక్రమాలు మరియు అటవీ ఆధారిత జీవనోపాధుల అభివృద్ధిపై సమాచారం అందిస్తున్నారు. వెదురు ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా అటవీ ఆధారిత ఉత్పత్తులకు విలువ జోడించడం, అటవీ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడం పై శాఖ దృష్టిని తెలియజేస్తోంది. ఈఅఖీఎ ద్వారా తయారైన స్వచ్ఛమైన తేనె విక్రయం ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇది సహజ అటవీ ఉత్పత్తుల ప్రోత్సాహం మరియు శాస్త్రీయ తేనెటీగల పెంపకం పట్ల అటవీ శాఖ చేస్తున్న కృషికి ప్రతీకగా నిలుస్తోంది. పిల్లలు మరియు కుటుంబాల కోసం ప్రత్యేకంగా పక్షుల మినీ జూ ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా చిన్నారులు పక్షుల వైవిధ్యాన్ని దగ్గరగా చూసి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. అంతేకాకుండా అటవీ శాఖ కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు, రాష్ట్రవ్యాప్తంగా సాధించిన విజయాలను చూపించే వీడియోలను నిరంతరం ప్రదర్శించే ఏర్పాటు చేశారు. జంతువుల ప్రతిరూపాలతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులను ఆకట్టుకునేలా, అలాగే వన్యప్రాణి సంరక్షణ సందేశాన్ని సృజనాత్మకంగా అందించేలా ప్రత్యేక ఆకర్షణలు కల్పించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో శ్రీ రత్నాకర్ జౌహరి, శ్రీమతి ప్రియాంక వర్గీస్, శ్రీ కృష్ణ, పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**అనంతగిరి: జనవరి 7ప్రజావినికిడి,**



రైతులు అవగాహనతో వ్యవసాయం లో అత్యధిక దిగుబడులు సాధించాలని క్రిస్టల్ కంపెనీ జెడ్ ఎం రామకృష్ణుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని గొంద్రియాల గ్రామంలో క్రిస్టల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ మెలకువలు పాటించి మందుల పిచికారి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రిస్టల్ కంపెనీ లో నూతనంగా వచ్చినటువంటి కలుపు నివారణ మందు సికోస వాడినట్లయితే ముందస్తుగా కలుపు నివారించి అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. వరి నాట్లకు ఉపయోగించడంతోపాటు నూతనంగా అవలంబిస్తున్న వెదజల్లు పద్ధతి కూడా అనుకూలంగా ఉంటుందన్నారు. జింకు లోపాలకు తల్వార్ జింక్, పురుగు నివారణకు ప్రోక్లేం ఎక్స్ ట్రా, అగ్గి తెగులు నివారణ అజోట్రిక్స్, దోమపోటు నివారణకు కొల్లార్, తదితర మందుల ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. రైతులు పురుగు తెగుళ్లు ఆశించక ముందే పంటలపై మందులు పిచికారి చేసి పంట సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు పురుగుమందులు వాడక సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మందులను మోతాదుకు మించి పిచికారి చేయరాదన్నారు. రైతులకు తగు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో క్రిస్టల్ కంపెనీ ఆర్బిహెచ్ శ్రీనివాసరావు, ఎండిఎం శివకుమార్, టి యం రాజ్ కుమార్, ట్రైని బాలాజీ, సీడీలు హరీష్, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, శివకుమార్, రైతులు వెంకన్న , శ్రీనివాసరావు, ఆంజనేయులు, నరసింహారావు, బాబురావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో రెండో విడత భూ సమీకరణ

### వడ్డమానులో ప్రారంభించిన మంత్రి నారాయణ -లక్షన్నర వరకు రుణమాఫీకి మంత్రి హామీ

అమరావతి**జనవరి 7ప్రజావినికిడి,**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభమైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ ఈ ప్రక్రియను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల రైతుల నుంచి ప్రభుత్వం సుమారు 16,666 ఎకరాలను సమీకరించనుంది. ఇందుకోసం ఈ రైతుల నుంచి అంగీకార పత్రాలను అధికారులు స్వీకరణ చేపట్టారు. ఈ ఏడు గ్రామాల రైతుల నుంచి స్వీకరించే భూమిని అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం వినియోగిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడే ఒలంపిక్స్ నిర్వహణ కూడా జరుగుతుందని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు. ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని భూ సమీకరణ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. గతంలో భూసమీకరణలో భాగంగా స్థానిక రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ అడిగారని, సిఎం చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని తెలిపారు. ముఖ్యమంత్రి దీనికి అంగీకరించారనీ, ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని ప్రకటించారు. రూ. 1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నామన్నారు. రైతులు భూములపై తీసుకున్న రుణాలను గతంలో రూ. 1.5 లక్షల వరకు మాఫీ చేశారని, ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నం జరగాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు. గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లడం, నిధులు విడుదల చేయవద్దని వరల్డ్ బ్యాంక్‌కు లేఖలు రాయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. గ్రామాల్లోని అంతర్గత నిర్మాణాలు, రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ సూచించారు హరిశ్చంద్రపురం ఈనాం భూములు విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని, తాడికొండ నియోజకవర్గంలో ల్యాండ్ పూలింగ్ చేసిన 3 గ్రామాల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

### సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ -ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి

### అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,**జనవరి 7ప్రజావినికిడి,** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ది పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'– అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27




ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్,




పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

# ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్ !

**జనవరి 7ప్రజావినికిడి,**
అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు



నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. మదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

## వైసీపీ ఎమ్మెల్యేల జీతాలు.. ఎథిక్స్ కమిటీలో ఇంట్రెస్టింగ్ టాపిక్

అమరావతి,**జనవరి 7ప్రజావినికిడి,**
ఏపీలో అధికార, విపక్షల మధ్య రాజకీయాలు మరోసారి వేడెక్కేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్యేల జీతభత్యాల విషయంలో పెద్ద రగడ జరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది జీతాలు తీసుకోవడాన్ని కూటమి నేతలు తప్పుపడుతున్నారు. ఈ విషయంలో వైసీపీ ఎమ్మెల్యేల నైతికతను ప్రశ్నిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో సీరియస్ కామెంట్లు చేశారు. అంతేకాకుండా ఈ విషయాన్ని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఇప్పటికే ఒకసారి సమావేశమై చర్చించిన ఎథిక్స్ కమిటీ సభ్యులు బుధవారం మరోసారి సమావేశమయ్యారని కథనాలు వస్తున్నాయి.
వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తప్పిస్తే, మిగిలిన 10 మంది ఎమ్మెల్యేలు సభకు హాజరుకాకుండా జీతాలు తీసుకుంటున్నారని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయమై అసెంబ్లీలోనే గతంలో మాట్లాడుతూ వైసీపీ సభ్యులు సభకు రాకుండా, దొంగచాటుగా హాజరు పట్టికలో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు చేయని



ప్రభుత్వ అధికారులు జీతాలు చెల్లిస్తామా? ఎవరైనా విధులకు హాజరు కాకపోతే జీతాలు ఆపేస్తాం కదా? మరి అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలు జీతాలు ఎలా తీసుకుంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో ప్రశ్నించారు.
అంతేకాకుండా ఈ విషయాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎథిక్స్ కమిటీకి ఆదేశించారు. దీంతో వైసీపీ సభ్యుల సంతకాలను ఎథిక్స్ కమిటీ పరిశీలించిందని తాజాగా ప్రచారం జరుగుతోంది. మొత్తం పది మంది సభ్యుల్లో ఆరుగురు ఎమ్మెల్యేల తీరుపై చర్చించినట్లు చెబుతున్నారు. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడికి నివేదిక సమర్పిస్తారని అంటున్నారు. సభకు హాజరుకాకుండా ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవచ్చా? ఎమ్మెల్యేలకు జీతాలు నిలిపివేసే అధికారం ఉందా? ఉంటే ఎవరికి ఉంది? ఎలా నిలిపివేయాలన్న అంశాలను ఎథిక్స్ కమిటీ పరిశీలించినట్లుగా చెబుతున్నారు.
ఎథిక్స్ కమిటీ సిఫార్సులతో స్పీకర్ ఆదేశాల ప్రకారం ఎమ్మెల్యే జీతాల చెల్లింపు నిలుపుదల చేస్తే రాజకీయ వివాదం చెలరేగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దేశ రాజకీయాలను ప్రభావితం చేయొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే సభకు హాజరుకాని ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం గతంలో హెచ్చరికలు జారీ చేసింది. వరుసగా 60 రోజుల పాటు అసెంబ్లీకి దుమ్మా కొడితే సభ్యుల సభ్యత్వం ఆటోమెటిక్ గా రద్దు అవుతుందని నిబంధనలు ఉన్నాయని ప్రభుత్వం వాదిస్తోంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి రామని తెగేసి చెబుతున్న వైసీపీ.. అనర్హత వేటు ఎలా వేస్తారో చూస్తామంటూ సవాల్ విసిరింది. ఈ నేపథ్యంలో తాజాగా ఎథిక్స్ కమిటీ సమావేశంపైనా వైసీపీ స్పందన ఎలా ఉంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

## ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

### ఆదివారం కావడంతో కొంత చర్చ

### త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

న్యూఢిల్లీ,**జనవరి 7ప్రజావినికిడి,**: పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద పక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద పక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక ÷-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### నవీన్ రావు తండ్రికి సిట్ నోటీసులు

హైదరాబాద్,**జనవరి 7ప్రజావినికిడి,** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

## తమిళనాట మారుతున్న సమీకరణాలు

### అన్నా డిఎంకె కూటమిలోకి పిఎంకె

చెన్నై,**జనవరి 7ప్రజావినికిడి,** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి తో పట్టలి మక్కల్ కట్చి పిఎంకె చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడియాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్' అని ప్రకటించారు. అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్థంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## నిర్మలా సీతారామన్ పేరిట నకిలీ పెట్టుబడి వీడియోలు..

### స్పందించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం

**ఆర్థిక మంత్రి పేరిట వైరల్ అవుతున్న పెట్టుబడి వీడియోలు నకిలీవని వెల్లడి**
**ఎలాంటి పెట్టుబడి పథకాలను ప్రోత్సహించడం లేదని స్పష్టీకరణ**
**నిజానిజాలు ధృవీకరించుకోవాలని సూచన**




న్యూఢిల్లీ,**జనవరి 7ప్రజావినికిడి,**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేరుతో కొన్ని నకిలీ పెట్టుబడి వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ విషయంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో యొక్క ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. నిర్మలా సీతారామన్ కొన్ని పెట్టుబడి పథకాలకు ప్రచారం చేస్తున్నట్లుగా వైరల్ అవుతున్న వీడియోలు వాస్తవం కాదని తెలిపింది.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలు నకిలీవని, కేంద్ర ప్రభుత్వం కానీ, ఆర్థిక మంత్రి కానీ ఎలాంటి పెట్టుబడి పథకాలను ప్రోత్సహించడం లేదని పేర్కొంది. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక పోర్టల్స్, ఆర్బీఐ, సెబీ వంటి నియంత్రణ సంస్థల ద్వారా ధృవీకరించుకోవాలని సూచించింది.నిర్మలా సీతారామన్ పెట్టుబడి సూచనలు చేస్తున్నట్లుగా కనిపించే లింక్స్‌ను క్లిక్ చేసే ముందు వాటిని పరిశీలించాలని సూచించింది. ఎవరితోనూ వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, బ్యాంకింగ్ సంబంధిత సమాచారాన్ని పంచుకోవద్దని ప్రజలను హెచ్చరించింది.

## చంద్రబాబు సహనం..

## ఏపీకి మంచిదే ..!

అమరావతి,**జనవరి 7ప్రజావినికిడి,**
రెండు కీలక విషయాల్లో కొర్రీలు పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబు చాలా సంయమనం పాటిస్తున్నారన్నది విశ్లేషకులు చెబుతున్న మాట. ఈ సహనాన్ని కొందరు తెలంగాణ వాదులు.. వేరే రూపంలో అర్థం చేసుకుంటున్నారని కూడా చెబుతున్నారు. కానీ.. ఇలాంటి ఆలోచనలు సరికావని అంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితిని కాచి వడబోసిన చంద్రబాబుకు.. ఎక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసునని.. అందుకే ఆయన సహనం వహిస్తున్నారని చెబుతున్నారు. ూశ్రీంశీ =ఝుస - వైసీపీ ఎమ్మెల్యేల జీతాలు.. ఎథిక్స్ కమిటీలో ఇంట్రెస్టింగ్ టాపిక్ 1) జలాల సమస్య: ఈ సమస్య తెలంగాణ ఆవిర్భావానికి ముందు నుంచి కూడా ఇరు రాష్ట్రాల మధ్య వివాదంగా ఉంది. అప్పట్లోనే పోలవరాన్ని అడ్డుకుంటూ.. తెలంగాణ వాదులు ప్రకటనలు గుప్పించారు. ఇప్పటికీ బీఆర్ఎస్ మాజీ నాయకురాలు కవిత దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగులో ఉండడం గమనార్హం. అయినప్పటికీ.. చంద్రబాబు సహనంతోనే ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ విషయంలోనూ ఆయన చెబుతున్నది మంచిదేనన్న అభిప్రాయం ఉంది. వృథాగా పోతున్న గోదావరి జలాలను ఒడిసి పట్టుకుని ఏపీ, తెలంగాణకు కూడా మేలు జరిగేలా వినియోగించుకుందామన్న చంద్రబాబు దూరదృష్టితో కూడిన ఆలోచనను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతోందన్నది కీలకం. పైగా.. దీని వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం వాటిల్లదన్న నిపుణుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. అయినప్పటికీ.. సహనంతోనే సమస్యలను పరిష్కరించుకు నేందుకు చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారు! 2) రేవంత్ వ్యవహారం: మంచో చెడో తెలియదు కానీ... రేవంత్ వల్ల చంద్రబాబు రెండు సార్లు ఇరుకున పడ్డారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారంలో ముందు వెనుక ఆలోచన లేకుండానే.. రేవంత్ రెడ్డి సొమ్ములు ఇస్తూ.. వీడియో కెమెరాలకు చిక్కారు. దీనివల్ల చంద్రబాబు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు పోలవరం-బనకచర్ల వ్యవహారంలోనూ ఆయన అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు.. నాలుగు గోడల మధ్య జరిగిన సంగతులను బయట పెట్టడం ఎంత వరకు సబబు అనేది కీలక ప్రశ్న. ఏదైనా ఉంటే.. అదే నాలుగు గోడల మధ్య తేల్చుకుని ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.





# న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు సిద్ధమైన శ్రేయస్ అయ్యర్

భారత క్రికెట్ జట్టుకు శుభవార్త, ఎందుకంటే వన్డే జట్టు వైస్_ప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఫిట్ అని ప్రకటించారు. జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న భారత్-న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో అయ్యర్ ఆడవచ్చు. దీజజ× భారత జట్టులో చేర్చింది, అయితే శ్రేయస్ అయ్యర్ ఆడటం అతని ఫిట్‌నెస్ ఆధారంగా ఉంటుందని కూడా చెప్పింది. దైనిక్ జాగరణ్ ప్రకారం, న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌గా ఉన్నాడు. గత కొన్ని రోజులుగా దీజజ× సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతని శిక్షణ పూర్తయింది. నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ ఎూ లక్ష్మణ్ ఇ-మెయిల్ ద్వారా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ నివేదికను సమర్పించారు.భారత జట్టులోకి తిరిగి రాకముందు శ్రేయస్ అయ్యర్ 2 మ్యాచ్‌లు ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. అతను విజయ్ హజారే ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో పునరాగమనం చేశాడు. ఆ మ్యాచ్‌లో ముంబై తరపున ఆడుతూ అయ్యర్ 82 పరుగులు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన లీగ్ మ్యాచ్‌లకు అయ్యర్‌ను ముంబై జట్టుకు_ప్టెన్‌గా నియమించారు. అతను జనవరి 8న పంజాబ్‌తో తన రెండో మ్యాచ్ ఆడనున్నాడు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో క్యాచ్ పడుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్‌కు గాయమైంది. రక్తస్రావం కారణంగా అతని పరిస్థితి చాలా తీవ్రంగా మారింది, అతను ×జఖలో కూడా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు సుదీర్ఘ చికిత్స ప్రక్రియ తర్వాత అయ్యర్ పూర్తిగా కోలుకున్నాడు.న్యూజిలాండ్ ాణ× సిరీస్ కోసం భారత జట్టు: శుభ్‌మన్ గిల్_(ప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ_ఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్_ప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్

# ఇండియాలో మ్యాచ్‌లు ఆడాల్సిందే

## • బంగ్లాదేశ్‌కు ఐసీసీ వార్నింగ్!



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌లు భారత్ నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్‌లో ఆడాల్సిన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది. వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్‌గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయండతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రికెట్ జట్టును భారత్‌కు పంపబోమని బంగ్లా క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది.ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్‌నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్ దాస్_ప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్ కూడా చోటు దక్కించుకున్నాడు.ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్‌లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్ నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. 'బంగ్లా ప్రీమియర్ లీగ్ నుంచి నన్ను తొలగించారు అనే ప్రచారం జరుగుతోంది. అయితే అందులో ఎలాంటి నిజం లేదు. బీపీఎల్ నుంచి వైదొలగాలని నేనే వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నాను. నాకు దేశమే ముఖ్యం. తర్వాతే ఇంకేదైనా. నిజాయతీ, గౌరవం, అభిరుచితో కొన్ని సంవత్సరాలుగా క్రికెట్‌కు సేవ చేసే అవకాశం నాకు లభించింది. దాన్ని మాత్రం కొనసాగిస్తాను. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు' అని రిధిమా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# మహిళల కోసం జెమిమా రోడ్రిగ్స్ సరికొత్త అవతారం



మహిళా క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ మైదానంలో ఎంత చురుగ్గా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆమె అదే ఉత్సాహంతో మహిళల సాధికారత, భద్రత దిశగా ఒక కీలక అడుగు వేశారు. మహిళల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా హెల్మెట్‌లను రూపొందించే ట్వారా కంపెనీతో జెమిమా దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఆమె కంపెనీలో ఈక్విటీ భాగస్వామిగా వ్యవహరిస్తారు. మహిళలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు బాధ్యతా యుతంగా ఉండాలని, తమ రక్షణను తామే చూసుకోవాలనే స్పృహ కల్పించడంలో జెమిమా క్రియాశీలక పాత్ర పోషించనున్నారు. ఈ భాగస్వామ్యం గురించి జెమిమా రోడ్రిగ్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "క్రీడలు మనకు క్రమశిక్షణ, నిలకడ, నమ్మకాన్ని నేర్పుతాయి. సామాన్య మహిళలకు వారి దైనందిన జీవితం కూడా ఇవే విషయాలను నేర్పుతుంది. మహిళలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటే వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అలాగే సరైన భద్రత ఉంటే వారికి మరింత ధైర్యం వస్తుంది. ట్వారా కంపెనీ ఈ రెండు అంశాలపై దృష్టి సారించింది. అందుకే ఈ భాగస్వామ్యం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని ఇస్తోంది" అని ఆమె తెలిపారు. భవిష్యత్తులో మహిళా రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త డిజైన్లను తీసుకురావడంలో జెమిమా తన సలహాలను కూడా అందించనున్నారు. ట్వారా వ్యవస్థాపకురాలు అల్పనా పరీదా మాట్లాడుతూ.. జెమిమా వంటి స్ఫూర్తిదాయకమైన క్రీడాకారిణి తమ కంపెనీలో చేరడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. జెమిమాలో ఉన్న క్రమశిక్షణ, ఉత్సాహం, లక్ష్యం పట్ల ఉన్న స్పష్టత.. తమ కంపెనీ ఆలోచనలతో సరిగ్గా సరిపోతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ కంపెనీ హెల్మెట్‌లు ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా 600కు పైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే 2026 నాటికి ఆఫ్‌లైన్ రిటైల్ మార్కెట్‌లోకి ప్రవేశించి, ప్రతి నగరంలోని స్టోర్లలో తమ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది.

# పీఎస్‌ఎల్‌లో ఆడనున్న ముస్తాఫిజుర్ రెహ్మాన్



2026 నుండి తొలగించిన రెండు రోజులకే బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ పాకిస్తాన్ సూపర్ లీగ్ (ూూా) వైపు మొగ్గు చూపాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను రిలీజ్ చేయడం వివాదాలకు కేంద్రమైంది. భారత్ వద్దను పంపించిన కొన్ని రోజుల్లోనే అతడు పాకిస్తాన్ క్రికెట్ లీగ్ లో ఆడాలని నిర్ణయం తీసుకున్నాడు. దీని వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయా అని చర్చ జరుగుతోంది. కొన్ని వారాల క్రితం జరిగిన 2026 మినీ వేలంలో రూ. 9.20 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయాడు. కోట్ల రూపాయలకు కేకేఆర్ అతడ్ని తీసుకుంది. కానీ బంగ్లాదేశ్ లో హిందూవుల వరుస హత్యలతో కేంద్రం సూచనతో బీసీసీఐ ముస్తాఫిజుర్ ను రిలీజ్ చేయాలని కేకేఆర్ కు సూచించింది. కేకేఆర్ అదే పని చేసింది. అదే బౌలర్ తాజాగా తక్కువ ధరకు ఆడుతున్నాడు. మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీపడి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కేకేఆర్ రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. దీని తరువాత, బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసకు సంబంధించిన కారణాలతో భారతదేశంలో అతనిపై నిరసనలు ప్రారంభమయ్యాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కీలక నిర్ణయం తీసుకుంది. దీని కారణంగా షారుఖ్ ఖాన్ జట్టు కేకేఆర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తమ స్క్వాడ్ నుండి తొలగించింది. నుండి తొలగించిన తర్వాత ముస్తాఫిజుర్ పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో చేరాడు. అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పేసర్ చేరికను ప్రకటించారు. ముస్తాఫిజుర్ ఎనిమిదేళ్ల తర్వాత తిరిగి ఆడుతున్నాడు. అతను గతంలో లాహోర్ ఖలందర్స్ కు ప్రాతినిథ్యం వహించాడు. డ్రాఫ్ట్ జనవరి 21న జరగనుండగా లీగ్ మార్చి 23న ప్రారంభమవుతుంది. ముస్తాఫిజుర్ ూూా నుండి నిష్క్రమించిన తర్వాత, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కఠినమైన వైఖరిని అవలంబించింది. ×జజకి బీసీబీ లేఖ రాస్తూ, టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌లన్నీ భారతదేశం నుంచి శ్రీలంకకు తరలించాలని కోరగా అందుకు ఐసీసీ నిరాకరించినట్లు సమాచారం. భద్రతా కారణాలను సాకుగా చెబుతోంది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ూూా మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం చేయకుండా నిషేధించం తెలిసిందే. భారత్ లో ఆడేందుకు రావడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిరాకరిస్తోంది. ఒకవేళ అలా రాని పక్షంలో నష్టపోయేది బంగ్లా జట్టు మాత్రమే.




# వైభవ్ సూర్యవంశీ ఊచకోత...

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ మరోసారి దుమ్మురేపాడు. అండర్ 19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్ మూడో మూడో మ్యాచ్‌లో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సెంచరీతో చెలరేగాడు. తనదైన విధ్వంసకర బ్యాటింగ్‌తో 63 బంతుల్లోనే శతకం సాధించాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్‌లతో 127 పరుగులు చేశాడు.అతనికి తోడుగా ఆరోన్ జార్జ్(106 బంతుల్లో 16 ఫోర్లతో 118) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అండర్ 19 జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 393 పరుగులు చేసింది. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంటాండో సోని(3/61) మూడు వికెట్లు తీయగా.. జాసన్ రోల్స్(2/59) రెండు వికెట్లు పడగొట్టాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ అండర్ 19 జట్టుకు ఓపెనర్లు ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 63 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. 171.62 స్ట్రైక్‌రేట్‌తో 10 సిక్స్‌లు, 9 ఫోర్లతో వీరవిహారం చేశాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అతను క్యాచ్ ఔటవ్వడంతో తొలి వికెట్‌కు నమోదైన 227 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ కాసేపటికే ఆరోన్ జార్జ్ ఔటవ్వగా.. వేదాంత్ త్రివేది(34), మొహమద్ ఇనామ్(19 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) రాణించారు. ఇప్పటికే ఈ సిరీస్‌ను భారత అండర్ 19 టీమ్ 2-0తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది.

# వరల్డ్‌కప్‌నకు కివీస్ జట్టు ప్రకటన

## - శాంట్నర్_ప్టెన్సీలో బరిలోకి కివీస్




2026 వరల్డ్‌కప్‌నకు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు మిచెల్ శాంట్నర్_ప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే ఇటీవల వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌లో అదరగొట్టిన పేసర్ జాకబ్ డఫ్పీకి ఈ జట్టులో చోటు దక్కింది. దీంతో 31ఏళ్ల డఫ్పీ తొలిసారి తన_రీర్‌లో వరల్డ్‌కప్ టోర్నీ ఆడనున్నాడు. ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, డేవన్ కాన్వే, డారిల్ మిచెల్, టిమ్ సైఫర్ట్‌లతో బ్యాటింగ్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తుంది. కాన్వేతోపాటు ఫిన్ అలెన్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇక_ప్టెన్ శాంట్నర్, ఇష్ సోధి, మిచెల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర నాలుగురు ఆల్‌రౌండర్లను ఎంపిక చేశారు. ఈ ప్లేయర్లు బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్‌లోనూ రాణించగల సత్తా ఉన్నవాళ్లు. అలాగే మ్యాచ్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, ఆడమ్ మిల్నే, జిమ్మి నీషమ్ లాంటి టాప్ క్లాస్ బౌలర్లతో బౌలింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తుంది. ఈ స్టార్ బౌలర్ల క్యాంప్‌లో ఆర్సీబీ స్టార్ జాకబ్ డఫ్పీ ఉండనున్నాడు. అలా బ్యాటింగ్, బౌలింగ్‌లో కివీస్ జట్టు పటిష్ఠంగా కనిపిస్తుంది.ఐపీఎల్ స్టార్ ఫ్రాంచైజీ ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో జాకబ్ డఫీని రూ.2 కోట్ల బేస్‌ప్రైజ్‌కు దక్కించుకుంది. గతేడాది డిసెంబర్‌లో అతడు వెస్టిండీస్‌పై టెస్టు సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న డఫీని కివీస్ బోర్డు వరల్డ్‌కప్ ఎంపిక చేసింది. 2025లో డఫీ మొత్తం 39 ఇన్నింగ్స్‌ల్లో 17.11 యావరేజ్‌తో 81 వికెట్లు నేలకూల్చాడు. దీంతో అతడు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్‌లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. ఇక ప్రస్తుతం అద్భుతమై ఫామ్‌లో ఉన్న డఫీని వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దింపడం పక్కా!భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా వచ్చే నెల 07న టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ 08న జరగనుంది. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే శ్రీలంకలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. లేదంటే భారత్‌లోనే తుది పోరు ఉంటుంది. ఈ టోర్నీ కోసం ఇప్పటికే భారత్ సహా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికాతో సహా అనేక దేశాలు తమతమ జట్లను ప్రకటించేశాయి. ఇంకా మరికొన్ని జట్లు తమతమ స్క్వాడ్‌లను ప్రకటించాల్సి ఉంది. వరల్డ్‌కప్‌కు న్యూజిలాండ్ జట్టు : మిచెల్ శాంట్నర్_(ప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి

# 'మన శంకరవరప్రసాద్ గారు' సందడి షురూ..

## భారీ ధరకు తొలి టికెట్ కొన్న అభిమాని

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథనాయికగా నటించారు. సినిమా విడుదలకు కొన్ని రోజులే ఉండటంతో ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. చాలా చోట్ల టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి.

ఈ క్రమంలో, కోనసీమ జిల్లా అమలాపురంలోని వెంకటరమణ థియేటర్‌లో జరిగిన ఒక ప్రత్యేక ఈవెంట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. చిరంజీవి యువత అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రీమియర్ షో మొదటి టికెట్ కోసం వేలం నిర్వహించారు. ఈ వేలంలో మెగా అభిమాని, జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారావు పాల్గొని, ప్రీమియర్ షో మొదటి టికెట్‌ను ఏకంగా 1.11 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన మొత్తాన్ని చిరంజీవి చారిటబుల్ ట్రస్టుకు అందజేస్తామని అభిమాన సంఘం నాయకులు తెలిపారు. తనకు తొలి టికెట్ దక్కడంపై సుబ్బారావు సంతోషం వ్యక్తం చేశారు.

ఇక సినిమా విషయానికి వస్తే, చిరంజీవి ఉ అనిల్ రావిపూడి కాంబినేషన్ కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రోమోలు, పాటలు,



ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సినిమాపై హైప్ రోజురోజుకూ పెరిగిపోతోంది. సినిమాకి సెన్సార్ నుంచి యూ/ఏ సర్టిఫికెట్ దక్కింది. మొత్తం నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ ఒక గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ఈ రోజు సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరగనుండటంతో ఇప్పటికే అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.

### సంక్రాంతి సినిమాల నిర్మాతలకు

# హైకోర్టులో ఊరట

## టికెట్ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం

**'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలకు మేలు**

**సింగిల్ బెంచ్ తీర్పు ఈ చిత్రాలకు వర్తించదని స్పష్టం చేసిన కోర్టు**



సంక్రాంతి బరిలో నిలిచిన 'ది రాజాసాబ్, 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ రేట్ల పెంపుదలపై నిర్మాతలు చేసుకున్న వినతిని పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్ జనవరి 9న, చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోల కోసం నిర్మాతలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని, హైకోర్టును ఆశ్రయించారు.

దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్, టికెట్ రేట్ల పెంపును నిరాకరిస్తూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు 'పుష్ప-2', 'ఓజీ', 'అఖండఅబశ్రీశ్రీ2', 'గేమ్ ఛేంజఅబశ్రీశ్రీర్' వంటి చిత్రాలకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ రెండు సంక్రాంతి చిత్రాలకు ఆ తీర్పు వర్తించదని తేల్చిచెప్పడంతో నిర్మాతలకు ఊరఅబశ్రీశ్రీట లఅబశ్రీశ్రీభించినఅబశ్రీశ్రీట్లైంది.

# మా ఇంటి బంగారంతో సమంత




సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తూ ఉండండి..

మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు.

'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

-------

# శీతాకాలంలో గ్లామర్ తో హీట్ పుట్టిస్తున్న నభా నటేష్!

కార్తికేయ 2 సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న నిఖిల్ సిద్ధార్థ్ ఆ తర్వాత అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం చేసి ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేదు. ఆ తర్వాత స్వయంభు మూవీని ప్రకటించారు. వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల విడుదలకు నోచుకోలేదు. పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా వస్తున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్త మీనన్ తో పాటు ప్రముఖ బ్యూటీ నభా నటేష్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. 2026 ఫిబ్రవరి 13న విడుదల కాబోతోంది. తెలుగు , తమిళ్ , కన్నడ, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానున్న నేపథ్యంలో అటు టీజర్లు, మేకింగ్ వీడియోలు ఇప్పటికే యూట్యూబ్లో అందుబాటులోకి వచ్చి ఆడియన్స్ కి సినిమాపై అంచనాలు పెంచేసాయి. ఇందులో నిఖిల్ ఒక యోధుడిగా కనిపిస్తున్నారు. ఇటు విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అటు నభా నటేష్ కూడా సోషల్ మీడియా వేదికగా గ్లామర్ ను వలకబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమాపై అంచనాలు పెంచే ప్రయత్నం చేస్తోంది అని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా శీతాకాలంలో హీట్ పుట్టిస్తూ అందాలను ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ తాజాగా నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలలో బ్లేజర్ ధరించిన ఈమె గమ్ బూట్స్ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. కారులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ.. తన ఫేస్ ఎక్స్ప్రెషన్స్ తో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలకు ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు. ముఖ్యంగా హార్ట్, ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ ఆమెపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. చాలా రోజుల తర్వాత గ్లామర్ వలకబోస్తూ షేర్ చేసిన ఫోటోలకి కొంతమంది వింటేజ్ వైబ్స్ అని కామెంట్లు చేస్తే.. మరి కొంతమంది లేడీ సూపర్ స్టార్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను కామెంట్ రూపంలో తెలియజేస్తూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. మొత్తానికి నభా నటేష్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి.



# మరో అద్భుతానికి తెరలేపనున్న రిషబ్‌శెట్టి!



కాంతార- మూవీతో సైలెంట్‌గా బరిలోకి దిగి కన్నడతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచిన హీరో రిషబ్ శెట్టి. విలన్‌గా కెరీర్ ప్రారంభించిన రిషబ్ అనూహ్యంగా -కాంతార- మూవీతో పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిన విషయం తెలిసిందే. కేవలం మౌత్ టాక్‌తో ఐదు భాషల్లోనూ ఈ సినిమాతో సంచలన విజయాన్ని సొంత చేసుకున్నాడు. హీరోగా, దర్శకుడిగా ప్రశంసలు, జాతీయ స్థాయిలో అవార్డుల్ని సైతం దక్కించుకుని కన్నడ నాట మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా మారాడు. ఫస్ట్ మూవీగా మరో ఘనత గత ఏడాది దీనికి ప్రీక్వెల్‌గా రూపొందిన -కాంతార చాప్టర్ 1-తోనూ అంతకు మించిన బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకుని దేశ వ్యాప్తంగా ప్రేక్షకులతో పాటు మేకర్స్‌ని ఆశ్చర్యపరిచాడు. ప్రస్తుతం పాన్ ఇండియా సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్న రిషబ్ శెట్టి ..ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న -జై హనుమాన్-లో టైటిల్ క్యారెక్టర్ పోషిస్తున్నాడు. ఇందులో లార్డ్ హనుమాన్‌గా కనిపించి సర్‌ప్రైజ్ చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. చాశ్రీంశీ =ఘుఽ – రహస్యంగా నిశ్చితార్థం.. పెళ్లి మాత్రం ధూమ్ ధామ్.. ఇక హిందీలో -ది ప్రైడ్ ఆఫ్ భారత్ ఛత్రపతి మహారాజ్-తో పాటు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్‌లకు రెడీ అవుతున్నాడు. అయితే -కాంతార-తో అద్భుతాన్ని సృష్టించిన రిషబ్‌శెట్టి త్వరలో మరో అద్భుతానికి తెరలేపనున్నాడని తెలుస్తోంది. మలయాళ ఫేమస్ రచయిత, స్క్రీన్‌ప్లే రైటర్ ఎంటీ. వాసుదేవన్ నాయర్ రచించిన పాపులర్ నవల -రండమూళం- ఆధారంగా సినిమా చేయడానికి రెడీ అవుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. -రంగమూళం- మహాభారతాన్ని ఆధారం చేసుకుని భీముని నేపథ్యంలో సాగుతుంది దీంతో ఇదే కథని తెరపైకి తీసుకురావాలనే ప్లాన్‌లో రిషబ్ ఉన్నట్టుగా ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది.

# వాలంటైన్స్ డే రోజు కపుల్ ఫ్రెండ్లీ మూవీ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరో గా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613